@netifocusnews @focustv www.netifocusnews.com
TS-18-0006625
# నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
COMPLIMENTARY COPY
తెలుగు డిజిటల్ దినపత్రిక
ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | శనివారం, 11 నవంబర్ 2023 | పేజీలు: 04



## లోపభూయిష్టంగా కాంగ్రెస్ మైనార్టీ డిక్లరేషన్

- బీజేపీ ఐడియాలజీతో డిక్లరేషన్
- బీసీలకు, ముస్లింలకు మధ్య చిచ్చు పెట్టే యత్నం
- కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు
- విమర్శలు గుప్పించిన కేటీఆర్..

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-నవంబర్10:

**కాంగ్రెస్ పార్టీ** మైనారిటీ డిక్లరేషన్ లోపభూయిష్టంగా ఉన్నదని మంత్రి కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ బీజేపీ ఐడియాల జీతో మైనారిటీ డిక్లరేషన్ ఇచ్చినట్టుగా ఉన్నదని ఆయన ఎద్దేవా చేశారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేసిన మంత్రి.. మైనారిటీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ కుట్రచేస్తోందని ఆరోపించారు. మైనారిటీల విషయంలో కాంగ్రెస్, బీజేపీ ఆలోచనలు ఒకేలా ఉన్నాయని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి తప్పుడు వాగ్ధానాలు చేయడం కొత్తేమీ కాదని, గతంలోనూ చాలా సార్లు ఇలాంటి తప్పుడు వాగ్ధానాలు ఇచ్చిందని మంత్రి కేటీఆర్ ఆరోపించారు. ముస్లిం మైనారిటీలను బీసీలుగా గుర్తిస్తామని కాంగ్రెస్ పార్టీ చెబుతోందని, అలా చేస్తే మైనారిటీలు ప్రత్యేక హోదా పోతుందని అన్నారు. మైనారిటీ డిక్లరేషన్ పేరుతో బీసీలకు, ముస్లింలకు మధ్య చిచ్చు మిగతా 2లో..







## కామారెడ్డిలో కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్

### అధికారంలోకి రాగానే తెలంగాణలో కులగణన

- ఐదేళ్లలో బీసీల అభివృద్ధికి రూ.లక్ష కోట్ల ఖర్చు
- స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు
- నేత కార్మికులకు 50ఏళ్లు దాటితే పెన్షన్లు
- గౌడన్నలకు వైన్‌షాపుల్లో 25శాతం కేటాయింపు
- ప్రతీ మండలానికి ఓ బీసీ గురుకులం ఏర్పాటు
- జనగామకు సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా పేరు..
- బీసీ డిక్లరేషన్ ప్రకటనలో సిద్ధరామయ్య, రేవంత్, షబ్బీర్, కోదండరామ్ తదితరులు..

నేటి ఫోకస్ న్యూస్, కామారెడ్డి-నవంబర్10:

**తెలంగాణ రాష్ట్రంలో** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు నెలల్లో కుల గణన నిర్వహించి జనాభా ఆధారంగా బీసీ రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. బీసీ-డీలో ఉన్న ముది రాజులను బీసీ-ఏ లోకి మారుస్తామని, నేత కార్మికులకు 50 ఏళ్లు దాటితే పెన్షన్లు ఇస్తామని హామీ ఇచ్చింది. శుక్రవారం కామారెడ్డి లో జరిగిన బీసీ డిక్లరేషన్ సభలో బీసీ డిక్లరేషన్‌ను కాంగ్రెస్ ప్రకటించింది. కర్నాటక సీఎం సిద్దరామయ్య, పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్, షబ్బీర్ అలీతో, టీజేఎస్ చీఫ్ కోదండరామ్, కమ్యూనిస్టు ముఖ్య నేతలతో పాటు పలువురు నాయకులు హాజరైన ఈ సభలో బీసీలకు కీలక హామీలు ఇచ్చింది. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ 42 శాతం పెంచుతామని, బీసీ సబ్ ప్లాన్ ప్రవేశ పెట్టడంతో పాటు వైన్ షాపులో గౌడ్లకు ప్రస్తుతం ఇస్తున్న 15 రిజర్వేషన్ 25 శాతా నికి పెంచుతామని పేర్కొంది. జనగా మ జిల్లాను సర్వాయి పాపన్న సర్దార్ పాపన్న పేరు పెడుతామని, ఐదేళ్లలో బీసీల అభివృద్ధి కోసం లక్ష కోట్ల ఖర్చు చేస్తామని, రాష్ట్రంలో మూడు చోట్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్లను ఏర్పాటు చేస్తమని హామీ ఇచ్చింది. ప్రతి మండలానికి ఓ బీసీ గురుకులాన్ని ఏర్పాటు చేయడంతో పాటు బీసీ సంక్షేమ శాఖను ఏర్పాటు చేస్తామని మిగతా 2లో..



## నేడు తెలంగాణకు ప్రధాని మోడీ

### బీజేపీ మాదిగ విశ్వరూప సభకు హాజరు

### ప్రధాని మోడీతో మందకృష్ణ మాదిగ భేటీ

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-నవంబర్10:

**తెలంగాణ రాజకీయాలు** అనూహ్యంగా మారుతున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి శనివారం తెలంగాణ పర్యటనకు రానున్నారు. మరోవైపు మందకృష్ణమాదిగ ప్రధాని మోడీతో భేటీ అయ్యారు. మోడీని ప్రశంసించారు. బిసి వ్యక్తి ప్రధాని కావడంతో..ఎస్సీ,ఎస్టీలకు కూడా న్యాయం జరుగుతోందన్నారు. సామాన్యుడైన మోడీ ప్రధాని పదవికి వచ్చారని అన్నారు. ఇకపోతే నవంబర్ 7 న ఆయన ఎల్బీ స్టేడియంలో బీజేపీ బీసీ గర్జన సభకు హాజరైన మోదీ.. శనివారం సాయంత్రం సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో బీజేపీ మాదిగ విశ్వరూప సభ నిర్వహిస్తోంది. ఈ సభలో ప్రధాని మోదీ పాల్గొని ప్రసంగించనున్నారు. ఈ వేదిక నుంచి ఎస్సీ వర్గీకరణపై ప్రధాని మోదీ కీలక ప్రకటన చేసే అవకాశం ఉందని విశ్లేష కులు భావిస్తున్నారు. శనివారం సాయంత్రం 5 గంటల ప్రాంతంలో బేగంపేటలో ప్రధాని మోదీ దిగుతారు. అక్కడి నుంచి నేరుగా పరేడ్ గ్రౌండ్‌కు చేరుకుంటారు. సుమారు గంటపాటు ఈ సభ జరగనుంది. సభ జరిగిన వెంటనే తిరిగి ఆయన ఢిల్లీ వెళ్లనున్నారు. 11న పరేడ్ గ్రౌండ్‌లో జరిగే మాదిగ, ఉపకులాల విశ్వరూప సభను విజయ మిగతా 2లో..

నిత్య నూతనంగా వెలువడుతూ..
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
సంచలన వార్తా కథనాలతో నిత్యం విశేష పాఠకాధరణ పొందుతున్న, నేటి ఫోకస్ న్యూస్ డిజిటల్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల వారిగా, నియోజకవర్గాల వారిగా, మండలాల వారిగా, మండలాల వారిగా బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, విలేకరులు కావలెలను.
ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.
9848488596
FOCUS TV TELUGU



### అబద్ధాలతో అధికారంలోకి రావాలని
## కాంగ్రెస్ కుట్ర

- మంత్రి హరీశ్‌రావు

నేటి ఫోకస్ న్యూస్, సిద్దిపేట,నవంబర్10:

అబద్ధాలతో అధికారంలోకి రావాలని కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నదని మంత్రి హరీశ్ రావు అన్నారు. సీఎం కేసీఆర్ పాలనే తెలంగాణకు శ్రీరామరక్ష అని స్పష్టం చేశారు. కాంగ్రెస్‌కు రాష్ట్ర ప్రజల మీద ప్రేమ తక్కువ.. అధికారం మీద యావ ఎక్కువ అని విమర్శించారు. మిగతా 2లో..

### తెలంగాణలో కాంగ్రెస్‌దే
## అధికారం

- కేసీఆర్‌కు రెండుచోట్లా ఓటమి తప్పదు
- బీఆర్ఎస్‌ను అంతమొందించండి
- కాంగ్రెస్ హామీలు పక్కాగా అమలు చేస్తాం
- కర్నాటకలో ఎలా అమలు చేస్తున్నామో వచ్చి చూడండి
- అవినీతి సొమ్ముతో రాజ్యమేలుతున్న కేసీఆర్
- మోదీ ఎన్నిసార్లు వచ్చినా తెలంగాణలో బీజేపీ ఖేల్ ఖతం...
- కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో కర్నాటక సీఎం సిద్ధరామయ్య

2





# బీజేపీ సభ్యర్థి సతీష్ మాదిగ నామినేషన్

- అచ్చంపేటలో కాషాయం జెండా ఎగర పోతుంది
- కాషాయపు జెండాలతో దద్దరిల్లిన భారీ ర్యాలీ
- నియోజకవర్గంలో ప్రభంజనం సృష్టించబోతుంది
- ప్రజలు ఆశీర్వదించి మమ్మల్ని గెలిపించండి



ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ నవంబర్ 10: భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా సతీష్ మాదిగ నామినేషన్ వేస్తున్న సందర్భంగా అచ్చంపేట పట్టణంలో అంబేద్కర్ కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. శుక్రవారం నామినేషన్ వేసి వచ్చిన సతీష్ మాది కాషాయపు నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ర్యాలీలో మహ రాష్ట బిజెపి ఎమ్మెల్యే దేవ్ రావు హెూలీతో కలసి పాల్గొన్న బిజెపి అభ్యర్థి సతీష్ మాదిగ మాట్లాడుతూ.. గడిచిన 60 సంవత్సరాలలో కాంగ్రెస్ పార్టీని చూసామని, ఒకసారి ఇక్కడి ప్రాంతవాసి ఎమ్మెల్యే గా వంశీకృష్ణని గెలిపిస్తే అన్ని పథకలలో అవనీతికి పాల్పడ్డాడరన్నారు. కర్ణాటకలో ఆరు గ్యారంటీల పేరు చెప్పి ప్రజలనూ మోసం చెసి తెలంగాణలో కుడా అవే మాయ మాటలు చెప్తున్నారని సతీష్ మాదిగ విమర్శించారు. అవనితీ కాంగ్రెస్ ను ప్రజలు అచ్చంపేట నియోజకవర్గంలో తిరస్కరించాలని మాట్లాడారు. అదేవిధంగా గత పది సంవత్సరాలుగా తెలంగాణ పేరు సెంటిమెంటుతో రాజకీయాలు చేస్తూ నియోజకవర్గంలో గుప్త నిధుల తవ్వకాలకు పాల్పడి , ప్రజల మీద దాడి చేస్తూ గుండా ఎమ్మెల్యేగా మరిన గువ్వల బాలరాజును అచ్చంపేట నియోజకవర్గ ప్రజలు చిత్తుగా ఓడించాలని ఓటర్ మహాశయులను కోరారు. ఈ రెండు పార్టీలు దొందు దొందేనని ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీని నమ్మవద్దన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో గుండాయిజం చేసే ఎమ్మెల్యేను పాతాళానికి ఓటు ద్వారా తొక్కేయాలని నియోజకవర్గ ప్రజలకు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అచ్చంపేట నియోజకవర్గంలో బిజెపిని గెలిపిస్తే రాష్ట్రంలో డిసెంబర్ 3న. ఏర్పడేది బిజెపి ప్రభుత్వం అన్నారు. ప్రత్యేక నిధులు నియోజకవర్గానికి తీసుకొచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని ప్రజలకు భరోసా కల్పించాడు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు అధికారం ఇచ్చిన అచ్చంపేట అభివృద్ధి జరగలేదని సతీష్ విమర్శించాడు. ఒక్కసారి కమలం గుర్తుకు ఓటేసి భారతీయ జనతా పార్టీకినీ భారీ మెజారిటీతో గెల్పించలని నియోజకవర్గ ఓటరు మహాశయ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మంగ్య నాయక్, జిల్లా నాయకులు మండికారి బాలాజీ, ముఖ్య నేతలు నాగరాజు లతో పాటు వందలాదిగా కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## కేఆర్ ఖేల్ ఖతం: డికె శివకుమార్

నేటి పోకస్ న్యూస్, సూర్యాపేట-నవంబర్10: ఈ ఎన్నికలతో కెసిఆర్ ఇక ఫామ్‌హౌజ్‌కు పరిమితం కావడం ఖాయమని, తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమని కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కోదాడ స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మాట్లాడుతూ కేసీఆర్ సర్కారుపై విమర్శలు గుప్పించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'బీజేపీ, బీఆర్ఎస్ రహస్య దోస్తులు... హైదరాబాద్ వచ్చి విమర్శలు చేస్తారు. కేసీఆర్ సెక్రటేరియట్ రాలేదు... ఇప్పుడు ఫామ్ హౌస్‌కు పంపిద్దాం. బై బై కేసీఆర్. 60 ఏళ్లు దాటినా నాగార్జున సాగర్ ప్రాజెక్టు చెక్కు చెదరలేదు.. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం మెడిగడ్డ ప్రాజెక్టులు కూలిపోతున్నాయి. ఈ రాష్ట్రం తలరాతను ప్రజలు మార్చబోతున్నారు. ఈసారి కోదాడలో పద్మావతి 25 వేల మెజార్టీతో గెలుస్తుంది. డిసెంబర్ 9న తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్నాం. ఈ ప్రాంతం సిమెంట్ పరిశ్రమలకు చాలా ప్రఖ్యాత ఉంది. దేశాన్ని కలపడానికి రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలా సిమెంట్ లా అందరినీ కలుపుతుందన్నారు. కర్నాటకలో ఏం అమలువుతన్నాయో కేసీఆర్ కర్ణాటకకు వస్తే దగ్గరుండి చూపిస్తామని అన్నారు.

# కామారెడ్డిలో కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ ప్రకటన

(మొదటి పేజీ తరువాయి..)

హామీ ఇచ్చారు. ప్రతి జిల్లాకు బీసీ భవన్ ఏర్పాటు చేయబోతున్నట్లు పేర్కొన్నారు.బీసీ సబ్ ప్లాన్ ను ప్రవేశపెట్టనున్నట్టుగా కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఐదేళ్లలో బీసీల అభివృద్ధికి లక్ష కోట్లను ఖర్చు చేయనున్నట్టుగా కాంగ్రెస్ వివరించింది. బీసీకార్పోరేషన్ ద్వారా ఒక్కొక్కరికి రూ. 10 లక్షల రుణ సౌకర్యం అందిస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. చేనేత కార్మికులకు 50 ఏళ్లు దాటితే పెన్షన్ అందిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. జనగామ జిల్లాను సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా మారుస్తామని హస్తం పార్టీ ప్రకటించింది. రాష్ట్రంలో మూడు చోట్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్లను ఏర్పాటు చేస్తామని ఆ పార్టీ తెలిపింది.

**బీసీ డిక్లరేషన్‌లోని అంశాలు..:**

స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లు 22శాతం నుంచి 42శాతానికి పెంపు.

బీసీలకు రాజకీయంగా మరిన్నీ అవకాశాలు.

ప్రతి మండలంలో బీసీలకు ప్రత్యేక గురుకులాలు.

ఐదేళ్లలో బీసీల అభివృద్ధికి రూ.లక్ష కోట్లు.

50ఏళ్లు దాటిన పద్మశాలీలకు పించన్ సౌకర్యం.

మహాత్మ జ్యోతి బాపులే సబ్ ప్లాన్ కింద ప్రతి ఏటా రూ.20వేల కోట్లు.

జిల్లా కేంద్రాల్లో బీసీలకు ప్రత్యేక భవనాలను నిర్మాణం.

విశ్వకర్మలు, మున్నూరు కాపుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు.

గద్వాల్, సిరిసిల్ల, నారాయణ్ ఖేడ్ లో పవర్ లూమ్స్ ఏర్పాటు

రజకుల కోసం రూ.10 లక్షల సబ్సిడీ.

కాంగ్రెస్ ప్రభుత్వంలో వెనుకబడిన తరగతుల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు.

వెనుకబడిన వర్గాల పిల్లల కోసం రూ.10 లక్షల రుణం సాయం.

జనాభా ప్రాతిపదికన బీసీ రిజర్వేషన్ పెంపు

వైన్స్ టెండర్లలో గౌడ్స్ రిజర్వేషన్ మరింత పెంపు



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

అమ్రాబాద్ (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 10 అమ్రాబాద్ మండల పరిధిలోని మన్ననూర్ గ్రామంలో చందూరు రాములమ్మ అనారోగ్యంతో మరణించడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వగృహానికి వెళ్లి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి,ఆర్థిక సాయం అందించి, పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాసులు, పార్టీ సీనియర్ నాయకులు రహీం,సంబు వెంకట రమణ, కొండపల్లి వెంకటయ్య పాల్గొన్నారు.

# లోపభూయిష్టంగా కాంగ్రెస్ మైనారిటీ డిక్లరేషన్

(మొదటి పేజీ తరువాయి..)

పెట్టాలని కాంగ్రెస్ పార్టీ చూస్తోందని, ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో చిచ్చు పెట్టాలని కుట్ర చేస్తోందని విమర్శించారు. ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు రాజ్యాంగపరంగా మతపరమైన మైనారిటీలని మంత్రి కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కయ్యి ఆటలాడుతున్నాయని ఆరోపించారు. బీజేపీ ముఖ్య నేతల సీట్లలో కాంగ్రెస్ పార్టీ వీక్ క్యాండిడేట్స్‌ను నిలబెట్టిందన్నారు. 2004 నుంచి 2014 వరకు పదేళ్ల అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మైనారిటీల కోసం ఏం చేసిందని మంత్రి ప్రశ్నించారు. పదేళ్లలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీల కోసం కేవలం రూ.930 కోట్లు ఇస్తే.. గడిచిన పదేళ్లలో బీఆర్ఎస్ పార్టీ రూ.10 వేల కోట్లు ఖర్చు చేసిందని చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ముస్లింలు, బడుగు వర్గాల మధ్య చిచ్చు పెడుతోందని మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. మైనారిటీలను బీసీల్లో చేరుస్తామని కాంగ్రెస్ చేసిన ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. మైనారిటీల విషయంలో కాంగ్రెస్, బీజేపీ ఆలోచనలు ఒకేలా ఉన్నాయని అన్నారు. కాంగ్రెస్ గతంలోనూ చాలాసార్లు తప్పుడు వాగ్దానాలు ఇచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. '2004 – 14 మధ్య కాంగ్రెస్ మైనారిటీల కోసం ఏం చేసింది. పదేళ్లలో కాంగ్రెస్ మైనారిటీల కోసం రూ.930 కోట్లు ఖర్చు చేస్తే, గత పదేళ్లలో బీఆర్ఎస్ రూ.10 వేల కోట్లు ఖర్చు చేసింది. బీజేపీ స్ఫూర్తితో కాంగ్రెస్ ఈ మైనారిటీ డిక్లరేషన్ ఇచ్చినట్లుంది.' అని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ తప్పుడు వాగ్దానాలు చేయడంలో దిట్ట అని కేటీఆర్ మండిపడ్డారు. గతంలోనూ ఇలాంటి హామీలనే ఇచ్చి ఒక్కటీ నెరవేర్చలేదని ఎద్దేవా చేశారు. 'ముస్లిం మైనారిటీలను బీసీలుగా గుర్తిస్తామని కాంగ్రెస్ చెబుతోంది. అలా చేస్తే మైనారిటీల ప్రత్యేక హోదా పోతుంది. మైనారిటీ డిక్లరేషన్ పేరుతో ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో చిచ్చు పెట్టాలని చూస్తోంది. ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు రాజ్యాంగపరంగా మతపరమైన మైనారిటీలు. వీరి విషయంలో బీజేపీ, కాంగ్రెస్ ఆటలాడుతున్నాయి.' అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీల కులగణనలోకి ముస్లింలను చేరుస్తామని కాంగ్రెస్ డిక్లరేషన్ చెబుతోందని, ఇది ఓ కుట్ర అని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఈ డిక్లరేషన్ ను వ్యతిరేకిస్తున్నట్లు స్పష్టం చేశారు. గజ్వేల్ లో కేసీఆర్ పై పోటీ చేస్తున్న ఈటల రాజేందర్, కామారెడ్డిలో రేవంత్ రెడ్డి ఇద్దరూ ఓటమి పాలవ్వడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈసారి రాష్ట్రంలో బీజేపీకి ఒక్క సీటు కూడా వచ్చే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు.

## నేడు తెలంగాణకు

# ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి..)

వంతం చేయాలని ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపు నిచ్చారు. మంద కృష్ణ మాదిగ నేతృత్వంలోనే సభ నిర్వహిస్తున్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అన్ని పార్టీలు రాజకీయాలకు అతీతంగా మద్దతు తెలపాలనే డిమాండ్‌తో ఏర్పాటు చేసే ఈ సభకు ముఖ్య అతిథిగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ హాజరవుతున్నట్టు మందకృష్ణ చెబుతున్నారు. మోదీ పర్యటన బీజేపీలో ఓ వర్గం నేతల్ని ఇబ్బంది పెడుతోంది. ఎస్సీ వర్గీకరణ విషయంలో మోదీ కీలక నిర్ణయం ప్రకటిస్తారనే ప్రచారం ఉండటంతో ఈ సభకు బీజేపీ ఎస్సీ మోర్చా దూరంగా ఉండాలని భావిస్తోంది. బీజేపీ దళిత నేతల్లోని ఎస్సీ మాల వర్గం ఈ సభకు దూరం కాబోతోంది. ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగ సామాజిక వర్గం చాన్నాళ్లుగా పోరాటం చేస్తోంది. కానీ మాల సామాజిక వర్గానికి ఈ వర్గీకరణ ఇష్టం లేదు. గతంలో ఏపీ ప్రభుత్వం వర్గీకరణ కోసం ఇచ్చిన జీవోలను మాల మహానాడు సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. అక్కడితో ఆ వర్గీకరణ నిర్ణయం ఆగిపోయింది. కేంద్రం రాజ్యాంగ సవరణ చేస్తే ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధమయ్యే అవకాశముంది. తెలంగాణ ఎన్నికల దృష్ట్యా.. కీలక రాజ్యాంగ సవరణకు ప్రధాని మోదీ ఆమోదం తెలుపుతారని అంటున్నారు. అంటే అది మాదిగలకు అనుకూల నిర్ణయం, అదే సమయంలో మాల సామాజిక వర్గానికి అది ఇష్టం లేదు. అందుకే వారు పార్టీలో ఉన్నా కూడా ప్రధాని మోదీ సభకు హాజరయ్యేందుకు జంకుతున్నారు. మాదిగల ఆధ్వర్యంలో జరిగే ఈ మీటింగ్ కి హాజరైతే.. మాల సామాజిక వర్గం నుంచి ఒత్తిడి పెరుగుతుందని అందుకే తాము దూరంగా ఉంటామంటున్నారు. ఇప్పటికే తెలంగాణ బీజేపీలో దళిత నేతలు పార్టీపై అసంతృప్తితో ఉన్నారు. మాజీ మంత్రి చంద్రశేఖర్, మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి వంటి వారు పార్టీ మారారు. అసంతృప్తితో ఉన్న బీజేపీ ఎస్సీ మోర్చా నేతలు ప్రధాని మోదీ సభకు హాజరయ్యే అవకాశాలు లేవని అంటున్నారు. అయితే ఇది పార్టీ సమావేశం కాదని మాదిగవిశ్వరూప సభ కాబట్టి.. బీజేపీ నేతలు హాజరవుతారా లేదా అన్నది కీలకంకాదని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు.

## అబద్ధాలతో అధికారంలోకి రావాలని కుట్ర

(మొదటి పేజీ తరువాయి..)

సిద్దిపేటలో కాంగ్రెస్ పార్టీకి చెందిన రాష్ట్ర స్థాయి నాయకులు మంత్రి హరీశ్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. గులాబీ కండువా కప్పి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కర్ణాటకలో వ్యవసాయానికి 5 గంటల కరెంటు ఇస్తున్నామని ఆ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ అంటున్నారని, మన రాష్ట్రంలో 24 గంటలపాటు ఉచితంగా విద్యుత్ ఇస్తున్నామన్నారు. రైతు బంధు సృష్టికర్త సీఎం కేసీఆర్ అని చెప్పారు. ఉమ్మడి పాలనలో నాడు కరువుతో ఉన్నామని, నేడు సస్యశ్యామలంగా మార్చుకున్నామని తెలిపారు. పొరపాటున కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే పదేండ్లు వెనక్కిపోతామని హెచ్చరించారు. నేడు అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ ముందున్నదని వెల్లడించారు. బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో అద్భుతంగా ఉంది. కేసీఆర్ బీమాతో ప్రతి ఇంటికి ధీమా. రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇవ్వబోతున్నామని చెప్పారు. రైతుబంధు, ఆసరా పెన్షన్లు పెంచుకోబోతున్నామని వెల్లడించారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 10కి పది స్థానాలు బీఆర్ఎస్ గెలువబోతున్నదని చెప్పారు.

## తెలంగాణలో కాంగ్రెస్‌దే

# అధికారం

నేటి ఫోకస్ న్యూస్, కామారెడ్డి-నవంబర్10: తెలంగాణలో కాంగ్రెస్‌దే అధికారం..కెసిఆర్‌కు రెండుచోట్లా ఓటమి ఖాయం..అవినీతి బిఆర్ఎస్‌ను అంతమొందించండి..తెలంగాణలో కాంగ్రెస్ హామీలను అమలు చేస్తాం కర్నాటకలో ఎలా అమలు చేస్తున్నామో వచ్చి చూడండి..అవినీతి సొమ్ముతో కెసిఆర్ రాజ్యం ఏలుతున్నారు. మోడీ ఎన్నిసార్లు వచ్చినా తెలంగాణలో బిజెపి ఖేల్ ఖతం.. అని కామారెడ్డి బిసి డిక్లరేషన్ సభలో కర్నాటక సిఎం సిద్దరామయ్య అన్నారు. తెలంగాణ ఎన్నికల్లో గెలవడమే లక్ష్యంగా కామారెడ్డి వేదికగా కాంగ్రెస్ పార్టీ కీలకమైన వ్యూహాలను అమలు చేస్తోంది. కామారెడ్డిలో రేవంత్ రెడ్డి నేడు నామినేషన్ వేయగా, ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున నిర్వహించింది. ఈ సభకు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కర్ణాటక సీఎం సిద్ధరామయ్య కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే తమ ఆరు గ్యారంటీలను తక్షణం అమలు చేస్తామని సిద్ధరామయ్య హామీ ఇచ్చారు. ఇప్పటికే కర్ణాటకలో 5 గ్యారంటీలు అమలవుతున్నాయో లేదో చూడాలని కేసీఆర్‌కు చెప్పారు. కేసీఆర్ కర్ణాటకకు వస్తే దగ్గరుండి చూపిస్తామని అన్నారు. కర్ణాటకలో 5 గ్యారంటీ స్కీంలను పక్కాగా అమలు చేస్తున్నామని అన్నారు. బీఆర్ఎస్ కు బీజేపీకి తేడా ఏమీ లేదని, బీఆర్ఎస్.. బీజేపీ బీ టీం అని ఆరోపించారు. తెలంగాణకు మోదీ 100 సార్లు వచ్చినా బీజేపీ అభ్యర్థులకు డిపాజిట్లు కూడా రావని ఎద్దేవా చేశారు. కర్ణాటకలో ప్రధాని మోదీ 48 సభలు పెట్టారని, రోడ్ షోల్లో విపరీతంగా పాల్గొన్నారని గుర్తు చేశారు. అయినా కూడా ప్రధాని మోదీ ప్రచారం చేసిన ప్రతి చోట కాంగ్రెస్ పార్టీనే గెలిచిందని అన్నారు. ఇన్ని అబద్ధాలు చెప్పే ప్రధానిని తాను ఇంతవరకు చూడలేదని అన్నారు. అబద్ధాలు చెప్పే ప్రధానికి తెలంగాణ ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు. బీసీల వెనుకబాటు తనానికి ప్రధాని మోదీనే కారణమని అన్నారు. మోదీ ప్రభుత్వ హయాంలో దేశ ఆర్థిక పరిస్థితి బాగా దిగజారిందని సిద్ధరామయ్య విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ను కామారెడ్డిలో రేవంత్ రెడ్డి చిత్తుగా ఓడిస్తారని సిద్దరామయ్య అన్నారు. కామారెడ్డితో పాటు, గజ్వేల్ లో కూడా సీఎం కేసీఆర్ ఓడిపోతారని అన్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీని తిరస్కరించి కాంగ్రెస్ ను ఆశీర్వదించాలని అన్నారు. రేవంత్ రెడ్డి కామారెడ్డితో పోటు కొడంగల్ కూడా రెండు చోట్ల గెలుస్తారని అన్నారు. బీసీల 34 రిజర్వేషన్లు 25 శాతానికి తగ్గించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. ఎన్నికల్లో కేసీఆర్ అవినీతి డబ్బును ఖర్చు చేస్తున్నారని సిద్దరామయ్య ఆరోపించారు. పదేళ్ల కేసీఆర్ అవినీతి పాలనకు చరమగీతం పాడాలని పిలుపు ఇచ్చారు. అవినీతి సొమ్ముతో ఓట్లను కొనేందుకు కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణలో భారతీయ జనతా పార్టీ పనైపోయిందని సిద్ధరామయ్య అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి నాలుగైదు సీట్లు వస్తే అవే చాలా ఎక్కువని ఆయన ఎద్దేవా చేశారు. మోడీ వంద సార్లు వచ్చి ప్రచారం చేసినా బిజెపి అభ్యర్థులకు డిపాజిట్లు కూడా రావని జోస్యం చెప్పారు. మోడీ ఎక్కడ ప్రచారం చేశారో అక్కడే కాంగ్రెస్ ఎక్కువ మెజారిటీ వచ్చిందని పేర్కొన్నారు. మోడీని నమ్ముకున్న కర్నాటక బిజెపి నేతలు ఆ తర్వాత తలపట్టుకున్నారన్నారని తెలిపారు. ప్రధాని మోడీ పచ్చి అబద్దాల కోరు.. కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ శుక్రవారం బిసి డిక్లరేషన్ సభ నిర్వహించింది. బిసి డిక్లరేషన్ సభకు కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కోదండరామ్, సిపిఐ నేత నారాయణ, చాడ వెంకట్ రెడ్డితో పాటు పలువురు కీలక నేతలు హాజరయ్యారు. కామారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బిసి డిక్లరేషన్ ను ప్రకటించింది. అనంతరం సిద్ధరామయ్యా మాట్లాడుతూ. బిసి సబ్ ఎ÷-లాన్ అమలు చేయాలని కాంగ్రెస్ నిర్ణయించిందన్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతామన్నారు. ప్రతి మండలానికి ఒక గురుకుల పాఠశాల, బిసిల కోసం ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేస్తామని తెలిపారు. రేవంత్ రెడ్డి సిఎం కెసిఆర్ పై పోటీ చేస్తున్నారు. రేవంత్ రెడ్డి మరో చోట కూడా పోటీ చేస్తున్నారు. సిఎం కెసిఆర్ కూడా రెండు చోట్లా పోటీ చేస్తున్నారని వెల్లడించారు. రెండు చోట్లా రేవంత్ రెడ్డి, కెసిఆర్ పై భారీ మెజారిటీతో రేవంత్ రెడ్డి గెలవడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు కెసిఆర్ ప్రయత్నిస్తున్నారు. సిఎం కెసిఆర్ పదేళ్ల పాలనలో అవినీతి రాజ్యమేలిందని సిద్ధరామయ్య ఆరోపించారు. కెసిఆర్ ను ఓడించాలని తెలంగాణ ప్రజలు ఇప్పటికే నిర్ణయించుకున్నారని పేర్కొన్నారు. ఓటుతో కెసిఆర్ ను ఇంటికి పంపాలని ప్రజలు ఎదురుచూస్తున్నారు. తెంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు.

# ఐటీ అధికారుల ప్రవర్తన సరిగా లేదు

- అధికారులు తనిఖీలు చేయాలి గానీ.. బెదిరింపులేంటి?
- ఐటీ అధికారులు పరిధి దాటి వ్యవహరించడం దుర్మార్గం
- మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

నేటి ఫోకస్ న్యూస్, ఖమ్మం-నవంబర్10: మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆఫీస్, నివాసాల్లో ఐటీ దాడులు ఇంకా కొనసాగుతున్నాయి. సోదాలు నిర్వహిస్తున్న సమయంలో ఐటీ అధికారుల ప్రవర్తన సరిగా లేదని పొంగులేటి మండిపడ్డారు. ఐటీ అధికారులు పరిధిని దాటి వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ "నాపైనా, కుటుంబ సభ్యులకు చెందిన 30 కంపెనీలపై ఐటీ దాడులు చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశాం. ఇది ప్రజా స్వామ్యమా?... ప్రజాస్వామ్యబద్ధంగా అధికారపక్షాలు పని చేస్తున్నారా?....ఆలోచన చేయాలి. అధికారిక ప్రభుత్వం ఒత్తిడితో ఐటీ దాడులు చేస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ బలంగా ఉంది అని... కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్న భయంతో అధికార పార్టీలు దాడులు చేయిస్తున్నాయి. కాంగ్రెస్‌ను అధికారంలోకి రానీయకుండా ఫెవికాల్ బంధం ఉన్నా బీజేపీ, బీఆర్ఎస్ కలిసి దాడులు చేస్తున్నారు. స్వయానా నా అల్లుడిని బెదిరించారు. నా ఆఫీసు అకౌంటెంట్‌పై థర్డ్ డిగ్రీకి పాల్పడ్డారు. థర్డ్ డిగ్రీ ప్రయోగించి ఒంటి కాలు మీద నిలబెట్టారు.. దారుణంగా బెదిరించారు. ఐటీ అధికారులు పరిధిని దాటి వ్యవహరించటం దుర్మార్గం. ఐటీ అధికారులు మ్యాన్ హ్యాండ్లింగ్ చేయటం ఏమిటి?.. మీకు ఏమైనా దొరికితే కేసులు పెట్టండి. ఐటీ అధికారుల తీరును తీవ్రంగా ఖండిస్తున్నా. మీరు హద్దులలో ఉండాలి... మీ రూల్స్ తెలియని వారు ఎవరు లేరు ఇక్కడ. నిబంధనలు ఉల్లంఘించిన మీరు కూడా దోషులు అవుతారు. బీఆర్ఎస్‌పై స్వరం పెంచిన తరువాత.. నాతో పాటు అనేక మంది వ్యక్తుల మీద అక్రమ కేసులు పెట్టారు ఓర్చుకున్నాం. మా కంపెనీలపై దాడులు చేశారు... అనుమతి ఇచ్చిన ప్రాజెక్టును ఆపివేశారు. తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు... రిటర్న్ గిఫ్ట్ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా ప్రజలు ఇస్తారు. అసలు గిఫ్ట్.. కేంద్రంలో ఇవ్వబోతున్నారు" అంటూ పొంగులేటి వ్యాఖ్యలు చేశారు. అలాగే కాంగ్రెస్ శ్రేణులనుద్దేశించి మాట్లాడుతూ.. "కాంగ్రెస్ శ్రేణులకు విన్నపం... సమయం తక్కువ ఉంది... కేసులతో ఇబ్బందులు పడుతున్న వారికి విముక్తి ఉండబోతుంది. 20 రోజుల పాటు కష్టపడి పని చేయాలి" అని పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరారు.

**రెండో రోజూ కొనసాగుతున్న ఐటీ సోదాలు ..**

మాజీ ఎంపీ, పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇండ్లలో రెండో రోజూ ఐటీ సోదాలు కొనసాగుతున్నాయి. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ రోడ్ నంబర్ 10లో ఉన్న రాఘవా ప్రైడ్ ఆఫీస్‌తోపాటు జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 17లో ఉన్న ఇండ్లో ఆదాయపు పన్ను శాఖ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. జూబ్లీహిల్స్‌లో ఉన్న ఇంట్లో పలు పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఖమ్మం నుంచి హైదరాబాద్ చేరుకున్న ఆయన కుటుంబ సభ్యుల నుంచి పలు వివరాలు సేకరించారు. గురువారం తెల్లవారుజాము నుంచి హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, సికింద్రాబాద్, లాంకోహిల్స్, రాయదుర్గం, బషీర్‌బాగ్ ప్రాంతాలతోపాటు ఖమ్మం టౌన్, ఖమ్మం రూరల్, పాలేరు, స్వగ్రామం కల్లూరులోని నారాయణపురంలో పొంగులేటికి చెందిన కంపెనీలు, బంధువుల ఇండ్లలో ఐటీ అధికారులు సోదాలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పలు కీలక పత్రాలు, హార్డ్‌డిస్క్‌లు స్వాధీనం చేసుకున్నారు. బెంగళూరు, చెన్నైకి చెందిన 200 మందికిపైగా అధికారులు ఈ సోదాల్లో పాల్గొన్నట్టు తెలిసింది.

**పంచేది ఆ వసూళ్ల డబ్బులేనా?**

ఖమ్మం జిల్లాలోని ఏ ఒక్క బీఆర్ఎస్ అభ్యర్థిని అసెంబ్లీ గేటు కూడా ముట్టుకోనివ్వని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మొదటి నుంచి బీరాలు పలుకుతున్నారు. తన డబ్బుతోపాటు టికెట్లు అమ్ముకొని పీసీసీ అధ్యక్షుడు అక్రమంగా సంపాదించిన డబ్బును కూడా ఉమ్మడి ఖమ్మంలో భారీగా పంచుతున్నట్టు కాంగ్రెస్ పార్టీకి చెందిన బహిష్కృత నేతలు ఆరోపిస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ వైపు గాలి వీస్తుండటంతో డబ్బులు పంచి గెలువాలని కాంగ్రెస్ నేతలు చూస్తున్నట్టు తెలుస్తున్నది. ప్రస్తుతం ఖమ్మం చేరుకున్న డబ్బులో పీసీసీ అధ్యక్షుడి సోదరుల పాత్ర ఉన్నట్టు టికెట్లు ఆశించి భంగపడిన బహిష్కృత నేతలు ఆరోపిస్తున్నారు. ఐటీ సిబ్బందిలోని కొందరు కోవర్టుల ద్వారా సోదాల విషయాన్ని ముందుగానే తెలుసుకున్న పొంగులేటి.. అప్రమత్తమైనట్టు తెలిసింది. అక్రమంగా సంపాదించిన డబ్బు తనిఖీల్లో పట్టుబడకుండా ముందే సర్దేసినట్టు తెలుస్తున్నది. అక్రమ డబ్బునంతా తరలించిన తర్వాత.. తనపై ఐటీ, ఈడీ సోదాలు జరుగుతాయని సభల్లో చెప్పాడని, అతను చెప్పిన 17 గంటల్లోపే ఐటీ సోదాలు జరిగాయని, ఇదంతా ఆయన స్క్రిప్ట్ ప్రకారమే జరిగిందని ఖమ్మానికి చెందిన కొందరు నేతలు చెప్తున్నారు.

# ఆసక్తిగా సిరిసిల అసెంబ్లీ

- నేను లోకల్ అంటూ కెకె ప్రచారహోరు
- అభివృద్ది పేరుతో కెటిఆర్ దూకుడు
- కీలకం కానున్న పద్మశాలీల ఓట్లు



(నేటి ఫోకస్ న్యూస్-రాజన్నసిరిసిల్ల,నవంబర్10)

కెసిఆర్ తరవాత సిఎంగా ప్రచారం జరిగిన సిరిసిల్ల నియో జకవర్గం ఇప్పుడు హీట్‌సీట్‌గా మారింది. గతంలో కెటిఆర్ సునా యాసంగా గెలిచిన ఈ సీటు ఇప్పుడు అంత ఈజీ కాదన్న రీతిలో పోటీ సాగుతోంది. ఇక్కడ తనకు ఎదురే లేదన్న రీతిలో సాగిన కెటి ఆర్‌కు కాంగ్రెస్, బిజెపిల నుంచి సవాళ్లు వస్తున్నాయి. దీంతోపాటు ప్రరచారంలో ఈ అభ్యర్థులు ముచ్చెమటలు పట్టిస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కెకె మహేందర్ రెడ్డి మరో అడుగు ముందుకేసి తాను లోకల్ అంటూ ప్రచారం చేస్తున్నారు. నిజానికి కెటిఆర్, రాణి రుద్రమదేవి ఇద్దరూ నాన్ లోకల్ కావడంతో ఆయన ఈ ప్రచారం చేస్తున్నారు. మొత్తంగా ఇప్పుడు సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల పోరు ఆసక్తికరంగా మారింది. కాంగ్రెస్ నుంచి కేకే మహేందర్ రెడ్డి, బీజేపీ నుంచి రాణిరుద్రమరెడ్డి బరిలో నిలిచారు. వీరితోపాటు పద్మశాలి వర్గానికి చెందిన మరో ఇద్దరు ఇండిపెండెంట్లు రంగంలో ఉన్నారు. ఎవరికివారు హోరాహోరీగా ప్రచారంలో దూసుకుపోతున్నారు. కేటీఆర్ తరఫున ఆయన అనుచరులు, పార్టీ లీడర్లు ప్రచారం చేస్తున్నారు. కెటిఆర్ కూడా అడపాదడపా సమావేశాలు పెటట్ఇ ప్రచారం చేస్తున్నారు. ప్రచార సరళిని చూసిన వారు ఈసారి సిట్టింగ్ ఎమ్మెల్యే కేటీఆర్కు÷- ఈ ఎన్నికలు అంత ఈజీ కాదని అంచనా వేస్తున్నారు. ఆయనకు బీజేపీ, కాంగ్రెస్ తోపాటు ఇండిపెండెంట్ల నుంచి గట్టి పోటీ ఉంది. సిరిసిల్లలో అతిపెద్ద సామాజిక వర్గమైన పద్మశాలీల నుంచి ఇద్దరు ఇండిపెండెంట్లు పోటీ చేస్తున్నారు. నాలుగుసార్లు కేటీఆర్ అలవోకగా గెలవడానికి పద్మశాలీలే కారణం. ఈసారి వారిలో నుంచే ఇద్దరు పోటీ చేస్తుండడం ఆసక్తి రేపుతోంది. 'మన ఓట్లు మనకే' అనే నినాదంతో వారిద్దరూ ప్రచారంలో దూసుకు పోతు న్నారు. ఈ క్రమంలో పద్మశాలీల ఓట్లు భారీగా చీలుతాయనే చర్చ నడుస్తోంది. గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి కేటీఆర్ కు పద్మశా లీల నుంచి ఓట్లు తగ్గుతాయని చెప్పుకుంటున్నారు. పద్మశాలీలు ఈసారి సిరిసిల్లలో గెలుపోటములను నిర్ణయించనున్నారు. ఇక్కడ వారి ఓట్లే 92 వేలు ఉన్నాయి. అదే వర్గానికి చెందిన బీజేపీ కార్యవర్గ సభ్యుడు లగిశెట్టి శ్రీనివాస్ సిరిసిల్ల టికెట్ ఆశించి భంగపడ్డారు. రాణీరుద్రమను ప్రకటించిన వెంటనే పార్టీ నుంచి బయటికి వచ్చారు. ఇండిపెండెంట్ గా పోటీ చేస్తున్నారు. పద్మశా లీల ఓట్లన్నీ తనకే పడతాయని ఆశాభావంతో శ్రీనివాస్ ఉన్నారు. సిరిసిల్ల టౌన్ తోపాటు తంగళ్లపల్లి మండలంలో ఆయనకు మంచి పట్టుంది. మరో యువనేత, పద్మశాలీ సామాజికవర్గానికి చెందిన పత్తిపాక సురేశ్ పోటీలో ఉన్నారు. ఇప్పటికే హిందూ సాంస్కృతిక సమితి పేరిట పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహించారు. సిరిసిల్ల పద్మశాలీల ఐక్యత కోసం కృషి చేస్తున్నారు. వీరిద్దరి నుంచి కేటీఆర్‌కు గట్టి పోటీ ఉంది. అలాగే కెకె మహేందర్ రెడ్డిపై సానుభూతి పెరిగింది. ఈసారి ఆయనను గెలిపించాలని కొందరు బాహాటంగానే పోరాడుతున్నారు. చేసిన అభివృద్ధే తనని గెలిపి స్తుందని కేటీఆర్ ధీమాగా ఉన్నారు. ప్రచారంలో భాగంగా తాను సిరిసిల్లలో చేసిన అభివృద్ధి పనుల గురించి పదేపదే చెబుతున్నారు. మందు పోయను.. పైసలు పంచను.. చేసిన మంచిని చూసి ఓటు వేయాలని కోరుతున్నారు. ప్రధానంగా సిరిసిల్లకు మెడికల్, ఇంజనీరింగ్ కాలేజీలు తెచ్చానని, వర్కర్ టూ ఓనర్ పథకం, అపెరల్ పార్క్, వ్యవసాయ పాలిటెక్నిక్ కాలేజీ, అగ్రికల్చర్ యూనివర్సిటీ తీసుకొచ్చానని ప్రచారం చేసుకుంటున్నారు. మల్కపేట రిజర్వాయర్, ఎత్తిపోతల ద్వారా ఎగువ మానేరు నింపేందుకు 9వ ప్యాకేజీ పనులు, గంభీరావుపేట నర్మాలలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, ఆక్వా హబ్, మిడ్ మానేరు లాంటి ప్రాజెక్ట్ ల నిర్మాణం, సిరిసిల్లలో ఏర్పాటు చేసిన 8 పార్కులు, కొత్త చెరువు సుందరీకరణ, హరిదాస్ నగర్ లో ఏర్పాటు చేసిన అర్బన్ పార్క్ పనులను వివరిస్తున్నారు. ఇకపోతే బీఆర్ఎస్వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో రాష్ట్రం మొత్తం తిరగాల్సి ఉన్నందున రోజువారీ ప్రచార బాధ్యతలను అనుచరులకు, మండల స్థాయి నాయకులకు అప్పగించారు. 2009 నుంచి వరుసగా 4 సార్లు గెలవడం, ప్రభుత్వ వ్యతిరేకత, అనుచరుల ఇసుక, ల్యాండ్ దందా, కేటీఆర్‌కు ప్రతికూల అంశాలుగా మారుతున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి స్థానికుడు. ఆయనది సిరిసిల్ల పరిధిలోని ముస్తాబాద్ మండలం నామాపూర్. గతంలో బీఆర్ఎస్‌లో పనిచేసిన ఆయన కేసీఆర్‌కు సన్నిహితుడుగా మెదిలారు. కానీ 2009లో కేకేను కాదని కేటీఆర్ కు బీఆర్ఎస్ ÷-టికెట్ ఇవ్వడంతో పార్టీ నుంచి బయటొక్చారు. అదే ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా పోటీ చేసి కేవలం 171 ఓట్ల తేడాతో కేటీఆర్ చేతిలో ఓడిపోయారు. అప్పటి నుంచి వరుసగా కేటీఆర్‌పై పోటీ చేస్తూ వస్తున్నారు. ఈసారి తనకు సింపతీ కలిసొస్తుందని, సిరిసిల్ల ప్రజలు ఆశీర్వాదిస్తారని ఆశతో ఉన్నారు. 14 ఏండ్లుగా కేటీఆర్ స్థానికంగా ఒక్కరోజు ఉండలేదని, స్థానికుడైన తనను గెలిపిస్తే అందుబాటులో ఉంటానని ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ స్కీములను ఓటర్లకు వివరిస్తున్నారు. ప్రభుత్వ వ్యతిరేకత తనకు కలిసొస్తుందని ఆశిస్తున్నారు. మరోవైపు బీజేపీ అభ్యర్థి రాణీరుద్రమ పాదయాత్రతో సిరిసిల్లలో ప్రతి ఇంటింటికి తిరుగుతున్నారు. ప్రధాని మోదీ నాయకత్వం, కేంద్ర ప్రభుత్వ పథకాలు, బీసీ సీఎం నినాదాలతో ప్రచారం చేస్తున్నారు.

## కేసీఆర్ వ్యతిరేక గొంతులన్నీ కాంగ్రెస్ గూటికి..!

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్, నవంబర్ 10)

కేసీఆర్ వ్యతిరేక శక్తులను, వ్యక్తులను పూర్తిస్థాయిలో తన వైపు తిప్పుకోవటంలో కాంగ్రెసు పార్టీ చాలా వరకు సక్సెస్ అయినట్టే కనిపిస్తోంది. కేసీఆర్ ను ఆయన కుటుంబాన్ని ఆయన పాలనను దుమ్మెత్తిపోయగల సత్తా ఉన్న వారినందరిని తమ పార్టీలో చేర్చుకుంటోంది. లేదంటే, తమకు అనుకూలంగా పని చేసేలా వారి మద్దతు తీసుకుంటోంది. ఒక్క ముక్కలో చెప్పాలంటే.. భారతీయ జనతా పార్టీలోని వారు తప్ప.. కేసీఆర్ పట్ల ద్వేషంతో, ఆగ్రహంతో రగిలిపోయే ప్రతి నాయకుడు ఇవాళ కాంగ్రెస్ గూటికి చేరి ఆయన పతనాన్ని నిర్దేశించాలని ఆరాటపడుతున్నారు. వైఎస్సార్ తెలంగాణ పార్టీని స్థాపించి.. కేసీఆర్ పై తీవ్ర స్థాయిలో విమర్శనాస్త్రాలు సంధిస్తూ తెలంగాణ వ్యాప్తంగా పాదయాత్రలు చేసిన షర్మిల ఎన్నికల వేళ కాంగ్రెసుకు అనుకూలంగా పనిచేస్తున్నారు. అసలు



ఆమె తన పార్టీని కాంగ్రెసులోనే విలీనం చేయాలని అనుకున్నప్పటికీ.. ఆ ప్రయత్నాలు ఒక కొలిక్కి రాలేదు. ఏకంగా 119 స్థానాల్లో పోటీచేస్తానని ప్రకటించిన ఆమె.. పూర్తిగా ఎన్నికలకు దూరంగా ఉండి కాంగ్రెసుకు మద్దతిస్తానని ప్రకటించేశారు. తెలంగాణ జనసమితి కూడా ఇప్పుడు అదే దశలో ఉంది. కేసీఆర్ మీద నిశిత విమర్శలు, సిద్ధాంతపరమైన విమర్శలు చేయగల ప్రొఫెసర్ కోదండరాం కూడా ఇప్పుడు కాంగ్రెస్ అమ్ముల పొదిలోనే ఉన్నారు. తాజాగా.. తీన్మార్ మల్లన్న కూడా కాంగ్రెస్ జట్టులో చేరారు. కేసీఆర్ మీద తీవ్రస్థాయిలో విరుచుకుపడిపోతూ.. సోషల్ మీడియా పోస్టులు, యూట్యూబ్ చానెల్ ద్వారా ఎంతో పాపులర్ అయిన మల్లన్న మీద సర్కారు పెద్దస్థాయిలో కేసులతో విరుచుకుపడింది. కేసు మీద కేసు పెట్టింది. ఒక బెయిలు వస్తే.. వెంటనే రెండో కేసులో అరెస్టు చేస్తూ వేధించింది. ఈ వేధింపులు తాళలేక బిజెపిలో చేరిన మల్లన్న అక్కడ ఇమడలేకపోయారు. మధ్యలో సొంత పార్టీ అని కొంత హడావుడి చేశారు. చివరికి ఇప్పుడు టికెట్ల ఎంపిక పర్వం కూడా పూర్తయిన తర్వాత.. కాంగ్రెసు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆయనకు అటువైపు నుంచి ఏం హామీ లభించిందో మనకు తెలియదు గానీ.. ఈ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న తన తీవ్రమైన పదజాలపు విమర్శలతో కేసీఆర్, భారాసకు వ్యతిరేకంగా గళం వినిపిస్తారు. మొత్తానికి ఆరకమైన అందరినీ తమ పార్టీలోకి రాబడుతూ.. కాంగ్రెస్ ఎడ్వాంటేజీ తీసుకోవాలనే ప్రయత్నంలో ఉన్నట్టుగా కనిపిస్తోంది.



## నేను చెల్లని రూపాయి కాదు డాలర్ : తుమ్మల

(నేటి ఫోకస్ న్యూస్-ఖమ్మం,నవంబర్10)

మంత్రి పువ్వాడ అజయ్‌కు కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు కౌంటర్ ఇచ్చారు. "నేను చెల్లని రూపాయి కాదు డాలర్.....ఎక్కడైనా చెల్లుతా. డాలర్ కి ప్రపంచంలో ఏ దేశంలోనైనా విలువ. నీవు రద్దైన రెండు వేల నోటు నీ విలువ అది" అంటూ వ్యాఖ్యలు చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎక్కడైనా పోటీ చేస్తానని.. ఖమ్మంలో పువ్వాడపై గెలుపు తనదే అని ధీమా వ్యక్తం చేశారు. తన రాజకీయ జీవితంలో భూ కబ్జాలు, అక్రమ కేసులు పెట్టించడం చేయలేదన్నారు. ప్రముఖ డాక్టర్ల భూములు కబ్జా చేశారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రఘునాథపాలెం మండలంలో లంబాడ సోదరుల భూములు, గుట్టలు కబ్జా చేశారని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. అరాచకం లేని ఖమ్మం కోసం, ప్రశాంతమైన ఖమ్మం కోసం, అన్ని వర్గాలు సంతోషంగా ఉండే ఖమ్మం కోసం కాంగ్రెస్ పార్టీనే గెలిపించాలని తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.

## పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇండ్లలో రెండో రోజూ ఐటీ సోదాలు

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్,నవంబర్10)




మాజీ ఎంపీ, పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇండ్లలో రెండో రోజూ ఐటీ సోదాలు కొనసాగుతున్నాయి. హైదరా బాద్‌లోని బంజారాహిల్స్ రోడ్ నంబర్ 10లో ఉన్న రాఘవా ప్రైడ్ ఆఫీస్‌తోపాటు జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 17లో ఉన్న ఇంట్లో ఆదాయపు పన్ను శాఖ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. జూబ్లీహిల్స్‌లో ఉన్న ఇంట్లో పలు పత్రాలను స్వాధీనం చేసు కున్నారు. ఖమ్మం నుంచి హైదరాబాద్ చేరుకున్న ఆయన కుటుంబ సభ్యుల నుంచి పలు వివరాలు సేకరించారు. గురువారం తెల్లవా రుజాము నుంచి హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, సికింద్రాబాద్, లాంకోహిల్స్, రాయదుర్గం, బషీర్‌బాగ్ ప్రాంతా లతోపాటు ఖమ్మం టౌన్, ఖమ్మం రూరల్, పాలేరు, స్వగ్రామం కల్లూరులోని నారాయణపురంలో పొంగులేటికి చెందిన కంపెనీలు, బంధువుల ఇండ్లలో ఐటీ అధికారులు సోదాలు నిర్వహించిన విష యం తెలిసిందే. ఈ సందర్భంగా పలు కీలక పత్రాలు, హార్డ్‌డిస్క్‌లు స్వాధీనం చేసుకున్నారు. బెంగళూరు, చెన్నైకి చెందిన 200 మందికిపైగా అధికారులు ఈ సోదాల్లో పాల్గొన్నట్టు తెలిసింది.

**పంచేది ఆ వసూళ్ల డబ్బులేనా?**

ఖమ్మం జిల్లాలోని ఏ ఒక్క బీఆర్ఎస్ అభ్యర్థిని అసెంబ్లీ గేటు కూడా ముట్టుకోనివ్వని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మొదటి నుంచి బీరాలు పలుకుతున్నారు. తన డబ్బుతోపాటు టికెట్లు అమ్ముకొని పీసీసీ అధ్యక్షుడు అక్రమంగా సంపాదించిన డబ్బును కూడా ఉమ్మడి ఖమ్మంలో భారీగా పంచుతున్నట్టు కాంగ్రెస్ పార్టీకి చెందిన బహిష్కృత నేతలు ఆరోపిస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ వైపు గాలి వీస్తుండటంతో డబ్బులు పంచి గెలువాలని కాంగ్రెస్ నేతలు చూస్తున్నట్టు తెలుస్తున్నది.లపస్తుతం ఖమ్మం చేరుకున్న డబ్బులో పీసీసీ అధ్యక్షుడి సోదరుల పాత్ర ఉన్నట్టు టికెట్లు ఆశించి భంగపడిన బహిష్కృత నేతలు ఆరోపిస్తున్నారు. ఐటీ సిబ్బందిలోని కొందరు కోవర్టుల ద్వారా సోదాల విషయాన్ని ముందుగానే తెలుసుకున్న పొంగులేటి.. అప్రమత్తమైనట్టు తెలిసింది. అక్రమంగా సంపాదించిన డబ్బు తనిఖీల్లో పట్టుబడకుండా ముందే సర్దేసినట్టు తెలుస్తున్నది. అక్రమ డబ్బునంతా తరలించిన తర్వాత.. తనపై ఐటీ, ఈడీ సోదాలు జరుగుతాయని సభల్లో చెప్పాడని, అతను చెప్పిన 17 గంటల్లోపే ఐటీ సోదాలు జరిగాయని, ఇదంతా ఆయన స్క్రిప్ట్ ప్రకారమే జరిగిందని ఖమ్మానికి చెందిన కొందరు నేతలు చెప్తున్నారు.



## అబద్ధాలతో అధికారంలోకి రావాలని కాంగ్రెస్ కుట్ర : మంత్రి హరీశ్ రావు

(నేటి ఫోకస్ న్యూస్-సిద్దిపేట,నవంబర్10)

అబద్ధాలతో అధికారంలోకి రావాలని కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నదని మంత్రి హరీశ్ రావు అన్నారు. సీఎం కేసీఆర్ పాలనే తెలంగాణకు శ్రీరామ రక్ష అని స్పష్టం చేశారు. కాంగ్రెస్‌కు రాష్ట్ర ప్రజల మీద ప్రేమ తక్కువ.. అధికారం మీద యావ ఎక్కువ అని విమర్శించారు. సిద్దిపేటలో కాంగ్రెస్ పార్టీకి చెందిన రాష్ట్ర స్థాయి నాయకులు మంత్రి హరీశ్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. గులాబీ కండువా కప్పి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కర్ణాటకలో వ్యవసాయానికి 5 గంటల కరెంటు ఇస్తున్నామని ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ అంటున్నారని, మన రాష్ట్రంలో 24 గంటల పాటు ఉచితంగా విద్యుత్ ఇస్తున్నామన్నారు. రైతు బంధు సృష్టికర్త సీఎం కేసీఆర్ అని చెప్పారు. ఉమ్మడి పాలనలో నాడు కరువుతో ఉన్నామని, నేడు సస్యశ్యామలంగా మార్చుకున్నామని తెలిపారు. పొరపాటున కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే పదేండ్లు వెనక్కిపోతామని హెచ్చరించారు. నేడు అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ ముందున్నదని వెల్లడించారు. బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో అద్భుతంగా ఉంది. కేసీఆర్ బీమాతో ప్రతి ఇంటికి ధీమా. రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇవ్వబోతున్నామని చెప్పారు. రైతు బంధు, ఆసరా పెన్షన్లు పెంచుకోబోతున్నామని వెల్లడించారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 10కి పది స్థానాలు బీఆర్ఎస్ గెలువబోతున్నదని చెప్పారు.



## కిరాణా షాపులే పంపకాల అడ్డాలు!

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్, నవంబర్ 10)

ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు రాజకీయ పార్టీలు వివిధ మార్గాలను వెతుకుతున్నాయి. ఓట్లను ఆకర్షించే పనిలో భాగంగా కుక్కర్లు, చీరలు తదితర తాయిలాలతోపాటు డబ్బు, మద్యం పంపిణీ చేయడంపై దృష్టి సారించాయి. అయితే నిఘా తీవ్రం కావడంతో వాటిని ఓటర్ల చెంతకు చేర్చడం వారికి సవాల్‌గా మారింది. ఈసారి ఎన్నికల్లో రూ.వేలల్లో నగదు పంపిణీకి సన్నాహాలు జరుగుతున్నట్లు ఇప్పటికే పెద్దఎత్తున ప్రచారం అవుతుండటంతో ఎన్నికల కమిషన్ ప్రతీ విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తోంది. బ్యాంకు లావాదేవీలతోపాటు పేటీఎం, గూగుల్‌పే, ఫోన్‌పే తదితర యాప్‌ల ద్వారా ఆన్‌లైన్‌లో జరిగే నగదు లావాదేవీలపైనా దృష్టి నిలిపింది. దాంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు తాయిలాల పంపిణీకి కిరాణా దుకాణాలను అడ్డాగా ఎంచుకుంటున్నట్లు నిఘావర్గాలకు సమాచారం అందింది. ముఖ్యంగా గ్రామాల్లోని కొందరు చిరు వ్యాపారులను ఎంచుకున్నట్లు తెలుస్తోంది. దుకాణాలకు సరకులు కొనేందుకు వచ్చే క్రమంలో వినియోగదారులకు డబ్బు ముట్టజెప్పేలా ప్రణాళికలు రచిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే గ్రామాల్లోని చిరు వ్యాపారులపై ఓ కన్నేసి ఉంచాలని నిఘావర్గాలు భావిస్తున్నాయి.

## పటాన్‌చెరులో కాంగ్రెస్‌కు గట్టి ఎదురుదెబ్బ

### తన అనుచరులతో కలిసి బీఎస్పీలో చేరిన నాయకుడు నీలం మధు

(నేటి ఫోకస్ న్యూస్-సంగారెడ్డి,నవంబర్10)

పటాన్‌చెరులో కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. పార్టీ నాయకుడు నీలం మధు తన అనుచరులతో కలిసి బీఎస్పీలో చేరారు. నీలం మధును హస్తం పార్టీ పటాన్‌చెరు అభ్యర్థిగా ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే బీఫామ్‌ను పెండింగ్‌లో పెట్టింది. అయితే గురువారం రాత్రి ప్రకటించిన చివరి జాబితాలో నీలం మధుకు బదులు కాటా శ్రీనివాస్‌కు టికెట్ ఇచ్చింది. దీంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి.. బీఎస్పీ టికెట్‌ను ఖరారు చేసుకున్నారు. ఆ పార్టీ తరఫున నామినేషన్ కూడా దాఖలు చేశారు. దీంతో కాంగ్రెస్ పార్టీలోకి ఎవరు ఎప్పుడు వస్తారో, ఎప్పుడు బయటకు వెళ్తారో తెలియని పరిస్థితి ఏర్పడింది. నారాయణ్‌ఖేడ్ అభ్యర్థిని కూడా పార్టీ అధిష్ఠానం మార్చింది. గతంలో ప్రకటించిన సురేశ్ షెట్కర్ బదులు సంజీవ్ రెడ్డికి టికెట్ కేటాయించింది. ఇక సూర్యాపేటలోనూ పటేల్ రమేశ్ రెడ్డిని కాదని సీనియర్ నేత, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డికి టికెట్ ఇచ్చింది. దీంతో తీవ్ర అసంతృప్తితో ఉన్న రమేశ్ రెడ్డి.. స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నారు.

## తెలంగాణ ప్రభుత్వోద్యోగుల డీఏకు ఎలక్షన్ కమిషన్ బ్రేక్

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్,నవంబర్10)

తెలంగాణ ప్రభుత్వోద్యోగుల డీఏకు ఎలక్షన్ కమిషన్ బ్రేక్ వేసింది. డీఏ ప్రకటన కోసం ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు ఇది నిజంగా షాకింగ్ విషయమే. ఎన్నికల నోటిఫికేషన్‌కు మూడు నెలల ముందు ప్రభుత్వ ఉద్యోగుల డీఏపై నిర్ణయం తీసుకోవడం జరిగింది. నిర్ణయం తీసుకొని దాదాపు ఆరు నెలలు కావస్తున్నా షెడ్యూల్ వచ్చే వరకూ కేసీఆర్ సర్కార్ నిర్ణయం తీసుకోలేదు. డీఏ ప్రకటించి ప్రభుత్వం కాలయాపన చేసింది. ఆలస్యం కావడంతో ఎన్నికల నోటిఫికిషన్ వచ్చేసింది. కోడ్ ఉండటంతో డీఏ అమలు కాలేదు. దీంతో ఎన్నికల కమిషన్‌కు ప్రభుత్వం లేఖ రాసింది. అయినా ఉపయోగం లేకుండా పోయింది. నాలుగు రోజుల కిందట సీఈఓ వికాస్ రాజ్‌ను ఉద్యోగ సంఘాల నేతలు వెళ్లి కలవడం జరిగింది. డీఏపై నిర్ణయం తీసుకోకుండా సీఈ సైతం హోల్డ్‌లో పెట్టింది. మొత్తానికి బ్రేక్ పడిపోయింది.



## భూనిర్వాసితులకు బేడీలు వేయించి, కొట్టించిన వారికి ఓటు అడిగే హక్కు లేదు : పొన్నం

(నేటి ఫోకస్ న్యూస్-సిద్దిపేట,నవంబర్10)

గౌరవెల్లి ప్రాజెక్టు భూనిర్వాసితులకు బేడీలు వేయించి, కొట్టించిన ఎమ్మెల్యేకు ఓట్లు అడిగే హక్కు లేదని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన ఆయన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్‌పై హుస్నాబాద్ అభివృద్ధి వైఫల్యాలపై చార్జిషీట్ విడుదల చేశారు. హుస్నాబాద్‌లో అభివృద్ధి రంగంపై ధ్యాస లేదన్నారు. సెంటిమెంటుకేమో హుస్నాబాద్, అభివృద్ధికేమో సిద్దిపేట, గజ్వేల్ అని వ్యాఖ్యలు చేశారు. పది సంవత్సరాలలో స్థానికుడిగా ఓ టు హక్కు నమోదు చేసుకోని ఎమ్మెల్యే స్థానికుడు ఎలా అవుతారని ప్రశ్నించారు. పార్లమెంటు సభ్యుడిగా చేసిన అభివృద్ధిపై తాను ఎప్ప టికైనా చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు. సిరిసిల్ల, వేములవాడ పరిణామాలను చూస్తే ఈ రాష్ట్రమంతా బీజేపీ, బీఆర్ఎస్ ఒకటేనని అర్థమైపోతుందన్నారు. ఈ ఎన్నికలు సమదర్థుడికి అసమర్థుడికి మధ్య పోటీ అని పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలు చేశారు.

## ఆస్తి కోసం కన్న కూతురిని హత్య చేసిన తండ్రి

(నేటి ఫోకస్ న్యూస్-ఖమ్మం,నవంబర్10)

జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. ఆస్తిపాస్తుల ముందు మానవ సంబంధాలు మంటగలిచాయి. కన్నపేగుకన్న ఆస్తే మిన్న అనుకున్న ఆ తండ్రి దారుణానికి ఒడిగట్టాడు. ఆస్తి కోసం కన్నబిడ్డనే కడతేర్చాడు ఆ కసాయి తండ్రి. వివరాల్లోకి వెళ్తే..వైరా మండలం తాటిపూడి గ్రామంలో భూమి వివాదాలు, ఆస్తుల విషయంలో పిట్టల రాములు అనే వ్యక్తికూతురు ఉష, అల్లుడు కృష్ణపై దాడి చేశాడు. కూతురు మరణించగా అల్లుడు కృష్ణ పరిస్థితి విషమంగా ఉంది. స్థానికులు అంబులెన్స్‌లో దవాఖానకు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

నేటి ఫోకస్ న్యూస్

శనివారం, 11 నవంబర్, 2023

# పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటిస్తోన్న చిత్రం సత్యభామ



కాజల్ అగర్వాల్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటిస్తోన్న చిత్రం 'సత్యభామ'. సుమన్ చిక్కాల దర్శకుడు. అవురమ్ ఆర్ట్స్ పతాకం పై బాబీ తిక్క, శ్రీనివాస రావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. 'మేజర్' చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్ ప్లే అందించారు. క్రైమ్ థ్రిల్లర్ కథతో తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. దీపావళి పండుగ సందర్భంగా శుక్రవారం 'సత్యభామ' టీజర్ విడు దల చేశారు. ఓ అమ్మాయి హత్య కేసును ఛేదిం చే క్రమంలో సత్యభామ ఎదుర్కొన్న ఇబ్బందులు ఏమిటి? అన్న ఇతివృ త్తంతో ఈ సినిమా రూపొందినట్టు టీజర్ చూస్తే తెలుస్తోంది. హత్యకు గురైన ఓ యువతిని రక్షించే క్రమంలో ఆమె ప్రాణాలు కాపాడలేకపోతుంది పోలీస్ ఆఫీసర్ సత్యభామ. అప్పటి నుంచి ఆమె గిల్టీ ఫీలింగ్ తో బాధపడుతుంటుంది. పై అధికారులు సత్య..ఈ కేసు నీ చేతుల్లో లేదు అని చెబితే..కానీ ఆ ప్రాణం నా చేతుల్లోనే పోయింది సార్ అంటుంది సత్య. అమాయకురాలైన యువతిని చంపిన హంతకుల వేట మొదలుపెడుతుంది సత్యభామ. ఈ వేటను మన ఇతిహాసాల్లో నరకాసుర వధ కోసం యుద్ధరంగంలో అడుగుపెట్టిన సత్యభామ సాహసంతో పోల్చుతూ ప్లే అయ్యే బ్యాక్ గ్రౌండ్ సాంగ్ ఆకట్టుకుంది. ఈ కేసును క్లోజ్ చేసేది లేదన్న సత్యభామ.. యువతి హత్యకు కారణమైన హంతకులను చట్టం ముందు నిలబెట్టిందా లేదా అనే అంశాలతో టీజర్ ఆసక్తికరంగా ముగిసింది. ప్రకాష్ రాజ్, నవీన్ చంద్ర కీలక పత్రాలు పోషిస్తున్న ఏ చిత్రానికి శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు.



# షమీని పెళ్లాడతా..

ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ షమీ ఇప్పుడు భారత జట్టులో ఒక కీలక ఆటగాడిగా సంచలనం సృష్టిస్తున్నాడు. కేవలం నాలుగు మ్యాచుల్లో 16 వికెట్లు తీసుకొని మొత్తం వరల్డ్ కప్ మ్యాచులలో 45 వికెట్లు తీసుకుని ఎక్కువ వికెట్లు తీసిన భారత బౌలర్‌గా అగ్రస్థానంలో వున్నాడు. క్రికెట్ పక్కన పెడితే షమీకి ఒక బాలీవుడ్ నటి పెళ్లి చేసుకుంటాను అంటూ సంచలన కామెట్స్ చేసింది. ఆ నటి ఎవరంటే.. భారత క్రికెట్ జట్టులో ఫాస్ట్ బౌలర్ మొహమ్మద్ షమీ ఒక సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. మొదటి నాలుగు మ్యాచ్‌లలో ఆడకపోయి నా, తరువాత అతనికి చాన్సు వచ్చింది, అప్పుడు తన సత్తా ఏంటో చూపించాడు. నాలుగు మ్యాచుల్లో మొత్తం 16 వికెట్లు పడగొట్టడమే కాకుండా, వరల్డ్ కప్ లో ఎక్కువ వికెట్లు తీసిన భారత బౌలర్‌గా తన పేరు నమో దు చేసుకున్నాడు. ఇంతకు ముందు వున్న ఫాస్ట్ బౌలర్లు జవగల్ శ్రీనాథ్, జహీర్ ఖాన్‌లను షమీ ఇప్పుడు దాటిపోయాడు. మొత్తం వరల్డ్ కప్ మ్యాచులలో 45 వి కెట్లు తీసుకున్నాడు. ఇతను కేవలం 14 మ్యాచులు ఆది ఈ 45 వికెట్లు తీసుకున్నాడు. ఇంతకు ముందు 44 వికె ట్లు తీసుకొని జవగల్ శ్రీనాథ్, జహీర్‌ఖాన్‌లు అగ్ర స్థానంలో ఉండేవారు. ఇక క్రికెట్‌ని పక్కన పెడితే, మ హమ్మద్ షమీకి పెళ్లి చేసుకుంటాను అని ఒక బాలీవుడ్ నటి 'ఎక్స్' (ఇంతకు ముందు ట్విట్టర్)లో పోస్ట్ పెట్టిం ది. అయితే ఒక షరతు కూడా పెట్టింది ఆ నటి. ఇంత కు ఆమె ఎవరు అనుకుంటున్నారా, తెలుగు సినిమా 'ప్రయాణం'లో మంచు మనోజ్ పక్కన నటించి సినిమా అరగేంట్రం చేసిన పాయల్ ఘోష్. ఆ తరువాత కొన్ని తెలుగు సినిమాలు, హిందీ సినిమాలు చేసింది పాయల్ ఘోష్. ఇప్పుడు రాజకీయ నాయకురాలు కూడా ఆమె. ఆమె 'ఎక్స్'లో షమీని పెళ్లి చేసుకుంటానని ఒక పోస్ట్ పెట్టి, షరతు కూడా పెట్టింది.



# 'మంగళవారం' ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు ఐకాన్ స్టార్

అజయ్ భూపతి దర్శకత్వం వహించిన సినిమా 'మంగళవారం'. పాయల్ రాజ్‌పుత్, 'రంగం' ఫేమ్ అజ్మల్ అమీర్ జంటగా నటించారు. ఈ చిత్రానికి అజయ్ భూపతి క్రియేటివ్ వర్క్స్ నిర్మాణ భాగస్వామి. ముద్ర వీడియా వర్క్స్ పతాకంపై స్వాతి రెడ్డి, గునుపాటి, సురేష్ వర్మ కలిసి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ నెల 17న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ చిత్రం విడుదల కానుంది. ఈ నెల 11, శనివారం హైదరాబాద్ జె.ఆర్.సి. కన్వెన్షన్ సెంటర్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహిస్తున్నారు. ఈ వేడుకకు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. అలాగే అల్లు అర్జున్ ఆర్మీ ఆధ్వర్యంలో ఈ వేడుక జరగనుంది. ఇప్పటికే ట్రైలర్ నెట్టింట హల్‌చల్ చేస్తోంది. విడుదలైన మూడు పాటలకు స్పందన బావుంది. 'ఆర్‌ఎక్స్ 100' తరహాలో మరోసారి డిఫరెంట్ కంటెంట్‌తో, కమర్షియల్ బేస్డ్ సినిమాతో అజయ్ భూపతి ప్రేక్షకుల ముందుకు వస్తున్నారని ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది.

# అది నేను కాదు: సారా అలీఖాన్



ప్రముఖ బాలీవుడ్ నిర్మాత, దర్శకుడు, నటుడు కరణ్ జోహార్ తన షో 'కాఫీ విత్ కరణ్' ఇంకో సీజన్ మొదలెట్టారు. ఇది డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో ప్రసారం అవుతోంది. ఈవారం అతని షోలో సారా అలీఖాన్, అనన్యా పాండే సందడి చేశారు. అయితే ఈ షో ప్రోమో ఒకటి విడుదల చేశారు. అందులో కరణ్ జోహార్ కొన్ని ప్రశ్నలు సరదాగా అడిగాడు, దానికి సమాధానం కూడా వాళ్లిద్దరూ అంతే సరదాగా, చలాకీగా చెప్పుకొచ్చారు. సారా, నువ్వు ప్రముఖ క్రికెటర్ శుభ్ మన్ గిల్‌తో డేటింగ్‌లో ఉన్నావా, వార్తలు వస్తున్నాయి అని కరణ్ జోహార్ సారా అలీఖాన్‌ని అడిగినప్పుడు ఆమె నవ్వుతూ, నేను ఆ సారాని కాదు అని చెప్పింది. "ప్రపంచం మొత్తం రాంగ్ సారా వెనకాల పడుతోంది, మీరందరూ చాలా తప్పుగా అర్థం చేసుకుంటున్నారు," అని చెప్పింది సారా అలీ ఖాన్. ప్రముఖ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్, గిల్ డేటింగ్ చేస్తున్న విషయం వార్తల్లో వైరల్ అవుతున్న సంగతి తెలిసిందే. అందుకే ఈ ప్రశ్న కరణ్ కావాలనే సారా అలీ ఖాన్ ని అడిగినట్టుగా తెలుస్తోంది. దానికి సమాధానం కూడా అంతే సరదాగా సారా అలీఖాన్ చెప్పింది. అలాగే ఇంకొక నటీమణి అనన్యా పాండే కూడా ఈ షోలో సారా అలీఖాన్ తో వచ్చింది. ఆమె ఆదిత్య రాయ్ కపూర్ ని డేటింగ్ చేస్తున్నట్టుగా వార్తలు వస్తున్నాయి. దాని మీద కరణ్ పరోక్షంగా అడిగితే, ఆమె కూడా అదే పద్ధతిలో ఆదిత్య రాయ్ కపూర్ గురించి చెప్పకనే చెప్పింది. ఇలా ఈ ఇద్దరూ ఆ షోలో సందడి చేస్తూ, అల్లరి కూడా చేశారు. ఇంకా వారిద్దరి గురించి చాలా విషయాలు కరణ్ అడిగితే, వాళ్లిద్దరూ తమదైన రీతిలో సమాధానాలు చెప్పారు.

# సాయం చేసిన ప్రతీఒక్కరికీ ధన్యవాదాలు: సన్నీలియోన్



"అనుష్క మిస్ అయ్యింది.. ఆమెను వెతకడంలో సాయం చేయండి' అంటూ బుధవారం ఉదయం సన్నీలియోన్ ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన పోస్ట్ ఎంతగా వైరల్ అయిందో తెలిసిందే! కనిపించకుండాపోయిన తన పనిమనిషి కుమార్తె అనుష్క గురించి ఆమె పెట్టిన పోస్ట్ ఇది. 'తొమ్మిదేళ్ల వయసున్న అనుష్క జోగేశ్వరి వెస్ట్ బెహ్రామ్ బాగ్‌లో నవంబర్ 8న సాయంత్రం మిస్ అయింది. పాప తల్లిదండ్రుల ఆవేదన చూస్తుంటే నాకెంతో బాధగా ఉంది. ఆమెను వెతికి తీసుకొచ్చిన వారికి రూ.50000 నగదు విరాళం ఇస్తాను' అని సన్నీలియోన్ తన పోస్ట్‌లో వెల్లడించారు. అంతే కాదు ముంబయి పోలీస్ విభాగానికి కూడా ట్యాగ్ చేశారు. ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. బాలీవుడ్‌కు చెందిన పలువురు సెలబ్రిటీలు, నెటిజన్లు.. ఆమె పోస్ట్‌ను వైరల్ చేశారు. తాజాగా 'అనుష్క దొరికింది' అంటూ సన్నీ మరో పోస్ట్ చేశారు. తప్పిపోయిన పాపను వెతకడంలో సాయం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. 'మన ప్రార్థనలకు సమాధానం దొరికింది! ఆ కుటుంబానికి భగవంతుడి ఆశీస్సులు మెండుగా ఉన్నాయి. ముంబయి పోలీసులకు థ్యాంక్యూ. 24 గంటల్లోనే అనుష్క తిరిగి మా వద్దకు చేరింది. ఆమె కోసం నేను పెట్టిన పోస్ట్‌ను షేర్ చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వ కంగా ధన్యవాదాలు" అని ఆమె పేర్కొన్నారు. తన ఇంట్లో పనిచేసే వ్యక్తి బిడ్డ మిస్ అయిందని, ఆమెను వెతికి పట్టుకోవడానికి సన్నీ లియోన్ పడిన తపన చూసి ఆమె మంచి మనసుకు నెటిజన్లు ఫిదా అవుతున్నారు.